● కథానిక



ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

# పరంపర

— బి. కనకలత

"వచ్చే, వచ్చే!" అని కేకలేసుకుంటూ నేను పరుగెత్తుకొచ్చేసరికి, ఇంత సేపూ అరిచినట్టు పిలిచిన పిల్ల యిదేనా మంచం మీద అన్నట్టుగా మంచం మీద పడుకొనుంది. అరిచీ అలిసిపోయి, సొమ్మసిల్లిపోయిందా?...

దగ్గిరగా వెళ్ళి మొహం మీదికి వంగేసరికి "...మ్మా! అమ్మా... అం... మ్మా" అని మూలిగింది.

జబ్బ మీద చెయ్యేసి కొద్దిగా నొక్కి నిమిరేను.

కళ్ళు తెలిచింది.

"ఏం... మ్మా... ఇక్కడే వున్నాను చిన్నీ..."

ఎంత సేపు... పిల్చినా... పలకవేంటమ్మా..."

"పిచ్చిపిల్లా... ఏం పరవాలేదు... ఇక్కడే వున్నాను కదమ్మా!"

"బాధగా వుందామ్మా....." విసుగూ నీరసం కలిసిన స్వరం.

పిలిచీ పిలిచీ అలిసిపోయింది... నుదుటి మీదంతా చెమట... చీర కొస పుచ్చుకుని మెత్తగా నాలుగు మడతలు చేసి పఫ్ చేసినట్టుగా వొత్తాను. నుదిటి మీద జీరాడుతున్న జుట్టు పాయల్ని వెనక్కి సర్దాను. అంత సుఖ పెడుతున్నా మొహంలో వేదన స్ఫుటంగా కనబడింది.

"కడుపులోంచి పోట్లొస్తున్నాయమ్మా..."

"అలాగే ఉంటుందమ్మా, కొంచెం వోర్చుకోవాలి మరి..."

"అం... మ్మా!" ఏడుపొచ్చేస్తోంది నొప్పితో.

మళ్ళీ తల మీద చెయ్యి పెట్టి నిమిరాను. "భరించాలి తల్లీ. ఇది దేవుడి ఆజ్ఞ. నువ్వు ఒక కొత్త ప్రాణాన్ని భూమి మీదికి తెస్తున్నావు. బాధ లేకుండా సృష్టి జరగదు"

"చచ్చి పోతా... నమ్మో యీ నొప్పితో"

"అలా చచ్చిపోతే ఈ లోకంలో తల్లులూ ఉండరు, తల్లి ప్రేమా ఉండదు. అందరం అలా అనుకున్నవాళ్ళమే... మొదటి మాటు కనక ఈ బాధే అన్నిటి కంటే పెద్ద బాధ అనిపిస్తుంది.... మా లక్ష్మమ్మకి కబురు పెట్టేను. ఒస్తూ ఒస్తూ వుంటుంది. అంత వరకూ వోర్చుకోమ్మా"

"అలా అంటావు, అంతే... ఇంత బాధ ఎవరూ పడుండరు..." నవ్వొచ్చింది.

... నాచిన్నిని చూసి, తను పడుతున్న బాధని చూసి నవ్వగలనా? ఇంత బాధ యెవరూ పడుండరు – అని అంటే నవ్వకుండా వుండగలనా?

చిన్నీ

నా చిన్నీ

నువ్వు కూడా ఇలాగే పుట్టావు తల్లీ

ఆ రోజు.. కాదు, ఆ రాత్రి –

రాత్రి పదకొండు గంటలైంది. తను పెందరాళే భోంచేసి పడుకుంది. అందరూ పడుకునే సరికి పదకొండు.

అమ్మా! అని మూలుగుతూ వచ్చాను ఆ గదిలోకి.

"ఏమ్మా! ఏదైనా తాగుతావా? నిద్ర రాలేదా?" అని అడిగింది అమ్మ

"నిద్ర కాదమ్మా కడుపులో ఏమిటో పొడుస్తున్నట్టుగా వుంది. పడుకోలేక పోతున్నానమ్మా!"

"అమ్మో అలాగామ్మా? దా, ఇలా వచ్చి పడుకో!" అంటూ విసన కర్ర తెచ్చుకుని ఆ పక్క మీద మరి రెండు దుప్పట్లు వేసింది అమ్మ.

నిద్ర పోలేక పోతున్నాను. ఒక్క నిమిషం నిద్ర వచ్చినట్లుగా వున్నా మళ్ళీ నొప్పులు లాగ రావడంతో పడుకోలేక. .. బాధ...

"ఏంటమ్మా యిలా"

"అంతేనమ్మా తొలి కానుపు కదా! కొంచెం భయంగా వుంటుంది."

ఈ గండం ఎంత తొందరలో గట్టెక్కుతామా అని అందరూ ప్రాణాలు పిడికిళ్ళలో పెట్టుకుని కూర్చున్నారు. బెదురు చూపులతో లోపలి నుంచి ఎప్పుడు ఏ కబురు వస్తుందో అని చూస్తున్నారు అవతల.

"తడవలా ఆమె కడుపింతుందేమో అని అనుకోని వాడు లేడు. గుండెలు మట్టుకు చేత్తో పట్టుకు ఎవరికి వారే నాడు లోపలి బెదురు దాచుకున్నారు

"ఆ రాత్రొక వల్లకాడు" అని ఎవరో కవిగారు రాసిన పుస్తకంలో ఉంది.

అమ్మ తన పక్కనే కూచుని ఉండగా నాన్న క్షణానికో సారి వచ్చి "అమ్మా, ఎలా ఉందీ" అంటూ ప్రేమగా, బెంగగా. ..

కరెంటు దీపాలైనా లేని ఆ పచ్చని పల్లెలో,

చిన్న చిన్న మినుకుమనే నూనె దీపాలలో,

దూరంగా కీచురాళ్ళు చేసే ధ్వనులతో,

ఆ పల్లె ఆదమరిచి నిద్దర పోతోంది

కానీ, మా యింట్లో అందరికీ శివరాత్రే..

గుండెల్లో బాధనీ, బెంగనీ దాచుకుని

ఎవరికి వారే

బిక్కు బిక్కు మంటూ పైకి మాత్రం ప్రసూతి వైరాగ్యపు కబుర్లు చెబుతున్నారు.

"అమ్మా"! అని పిలిచేను

ఒక్కసారిగా ఉలిక్కిపడి,

"ఏం కావాలమ్మా..."

"అమ్మా ఏంటమ్మా ఇది... ఇంత బాధేమిటే అమ్మా?"

"అలా అనకూడే అమ్మా.... కదలకు, చీకటిగా ఉండగా తెల్ల వారితే అంతా అయిపోతుంది. కాళ్ళు రాయానా అమ్మా..."

"ఊఁ..."

* * *

పాత జ్ఞాపకాలు మనస్సుని చిన్ని చెయ్యి నా మణి కట్టుని గట్టిగా నొక్కేస్తుంటే, వులిక్కిపడి చూసేను.

"అమ్మా... వినవే... నా వొంట్లోంచి ఏవో చప్పుడులు వినిపిస్తున్నాయి కదే... అలజడిగా వుందమ్మా..."

"అమ్మా!... ఈ పొత్తి కడుపు కింద నుంచి పైకి ఎవరో... అబ్బా.. ఎంత గట్టిగా .... తంతున్నారో...!?"

"అదేనమ్మా నువ్వు దేవుడి ఆజ్ఞ ప్రకారం మరో జీవికి జన్మనిస్తున్నావన్న మాట..."

14* * *

"విశాలా... విశాలా... ఎలా ఉందే అమ్మాయికి పాలేవైనా తాగ గలదా?" బైటి నుంచి ఈయన కేక...

"ఇప్పుడు అదేం తాగలేదండీ... మీరు మాత్రం ఎక్కడకీ వెళ్ళిపోకండి. రాత్రి ఒంటి గంటవుతోంది. మీకు కాసిని టీ నీళ్ళివ్వనా?"

"బిడ్డ నొదిలి నువ్వు రాకు, ఆ టీ నీళ్ళేవో నేనే కాస్తాను, యిద్దరం చెరో చుక్కా తాగుదా"

చిన్నికి అంత బాధలోనూ చిన్న మగత... ఈ మంత్రసాని మహాలక్ష్మి యిప్పటిదాకా ఐపులేదు. ఆవిడ చెయ్యి పడితే గాని బిడ్డ బైట పడదు. మనం ఎంత చేస్తున్నామనుకున్నా ఆవిడ చెయ్యి ఆఖరి వైద్యం... ఆలోచిస్తూ ఇంట్లోంచి సావిట్లోకి... సావిట్లోంచి వీధిలోకి తిరుగుతున్నాను...

చీకటి చలిగా జీబురు లాగా మెల్లమెల్లిగా పాకుతోంది

చుక్కలు రాలే చప్పుడులా నిశ్శబ్దం కారుతోంది. మంత్రసాని మహాలక్ష్మమ్మ వస్తున్న జాడ ఎక్కడా

లేదు.

"అమ్మా!" పొలికేకలాంటి అరువు లోపల్నించి.

"అమ్మా!" అంటూ అపేక్షగా వీధిలోంచి పిలుపు.

"ఓలమ్మో కబురెట్టినారంట? మా అప్ప కూతురికి నొప్పలంటే ఎల్లాను" అని కేకలు పెడుతూ మంత్రసాని వచ్చింది.

ఇంత సేపా, రావడనికి? పాపం ఎంత కష్టమయింది నా బిడ్డకు! నువ్వు ఉండీ లేనట్టే అయింది. మూడు రోజులాయి చెప్తున్నాం. ఇక్కడ కాసుకుని ఉండవమ్మా మహాతల్లీ అని. నీ పన్లే నీవి. హూ!" అంటూ రంకెలెట్టరాయన.

"అదేటి బాబూ అలాగంటారు" అని ముసి ముసి నవ్వులతో లోపలికి బయల్దేరింది.

"నొప్పల్లేకుండా బిడ్డ లేక్కణ్నుంచి వస్తారు? అయినా ఎంత కష్టపడి కంటే అంత బాగుటుంది ఆడదానికి"

"సరే పద పద!" గది బయట నుంచి అందరూ ఆత్రంగా చూస్తున్నారు.

ఎక్కు పెట్టిన బాణంలోంచి దూసుకెళ్ళిన ఊసలా వెళ్లిన మంత్రసాని అంత వేగంగా వెనక్కొచ్చేసింది. "బేగా లోనకి రండి పిల్లనలా ఒగ్గేసి పెత్తనాలు జేత్నారు!" అని వెళ్ళిపోయింది.

అమ్మది చూపూ, నాన్నది రూపూ
బతికి బాగుండాల కాని
నా తల్లి తాపం తొలి చూలు పాపం
కష్ట పడితే పోనీ రాజాని కంది, నా తల్లి
అంది నవ్వుతో మంత్రసాని
అలసిన నరాల మసకల్లోపల
చైతన్యం ఒక బందీ
వెలసిన తుపాను వెనక ధీమాను
గుండె లోపల నిలిపింది.

* * *

ఆ అరగంట –

చిన్ని కళ్ళు తెరుస్తుందేమోనని ఇద్దరు ముత్తయిదువలు కాపలా

"ఇదంతా శుభం చెయ్యవే అంటేనూ"

"మగత తీరనియ్యండి సేత్తానూ" అని పసిగుడ్డును పట్టుకుపోయింది మాలక్ష్మి

బొడ్డు కోసి బిడ్డకి సంరక్షణ చేసి ఆ పసినోట్లో, నీళ్ళే పోసిందో పాలే పోసిందో... వెచ్చటి గుడ్డ పెట్టి ఒళ్ళే తుడిచిందో ఆ లేత కాళ్ళూ చేతులూ మెత్త మెత్తగా సవరతీసిందో మరి ఐపూ జాడా లేకుండా వుంది.

"అమ్మా నా బిడ్డ " అది ఏడుపూ, సంతోషం, ఆందోళన ఎలావున్నావమ్మా?"

"ఎంత కష్ట పడ్డావమ్మా?"

"ఒంట్లో అలసటగా ఉందా అమ్మా?"




"మొత్తానికి ఒడ్డున పడ్డావు తల్లీ! ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చూసుకున్నాను తల్లీ నిన్ను."

– అంటూనే ఉన్నాము.

– అంతలోనే అంత నీరంసంలోనే ఎక్కణ్ణించొచ్చిందో ఆ శక్తి...

"నా బిడ్డెక్కడ? – అది చెప్పరేం ముందు!?"

"నాకు మొగ పిల్లాడు పుట్టాడా? ఆడ పిల్లా?...

* * *

ఆది ఒక పరంపర. ఏ తరానికాతరం పుట్టిన పిల్లల్ని పుట్టబోయే పిల్లల్నీ ప్రాణాధికంగా ప్రేమించడమే అ పరంపర.


# యూనిక్స్

హెయిర్ వీవింగ్, ఒబేసిటీ
ఇతర బ్యూటీ ట్రీట్‌మెంట్స్.



స్త్రీలకు, పురుషులకు

1. అరోమా బ్యూటీ ట్రీట్‌మెంట్స్.
2. హెయిర్ వీవింగ్.
3. ఒబేసిటీ.
4. రిమోవే ట్రాన్ హెయిర్ రిమూవింగ్.

**హెడాఫీసు:**
రెండవ వీధి, సాంబశివ పేట,
నాజ్ సెంటర్, గుంటూరు- 1
ఫోన్: 222584

బ్రాంచి ఆఫీసులు:

501, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్,
కమ్మ సంఘం, అమీర్‌పేట,
హైదరాబాద్,
ఫోన్: 3747121

సిరిపురం జంక్షన్
మోడీ జిరాక్స్ కాంప్లెక్స్
విశాఖపట్నం.
ఫోన్: 545787

21, సెంచరీ ఒబేసిటీ క్లినిక్,
కాకాజీ కాలనీ,
కొత్తబస్టాండ్ దగ్గర, హనుమకొండ,
ఫోన్: 72010